ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

యాదగిరిగుట్ట : మాసాయిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 8 : మండలంలోని మాసాయిపేట గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఏ రైతూ ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మాసాయిపేట తన సొంత గ్రామం లాంటిదన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్యారెడ్డి, పాల సంఘం మాజీ చైర్మన్ వంటేరు ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

సన్న బియ్యం నిరుపేదలకు వరం

బొమ్మలరామారం : సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం చేశారు. అనంతరం మర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సింగిర్తి మల్లేశ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని గొంతు నొక్కే ప్రయత్నం మానుకోవాలి

- బీఆర్‌ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి పార్టీ డైరీ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, ఏప్రిల్ 8 : ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మానుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ రజతోత్సవ బహిరంగ సభకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నం మానుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఏప్రిల్ 27న పార్టీ జెండాను ఆవిష్కరించాలని శ్రేణులకు సూచించారు. విద్యార్థులు, యువత, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పార్టీ డైరీని ఆవిష్కరించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పోశబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, నాయకులు మాధవరెడ్డి, రమేశ్, సాగర్ రెడ్డి, బలరాం, రమేశ్, అశోక్, సుధీర్‌బాబు, సతీశ్, నర్సింహ, కృష్ణారెడ్డి, యాదయ్య, వెంకటేశం, ఆమేర్, సంతోష్, మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, విక్రం, నరేందర్ పాల్గొన్నారు.

వలిగొండలో మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నల్లగొండ జడ్పీ మాజీ చైర్మన్ బండ దామోదర్‌రెడ్డి, క్యామ మల్లేశ్

మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఘన స్వాగతం

వలిగొండ, ఏప్రిల్ 8 : మోత్కూర్ మండలం దాచారం గ్రామానికి మంగళవారం వెళ్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు వలిగొండ మండల కేంద్రంలో తొర్రూరు చౌరస్తా వద్ద బీఆర్‌ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి క్యామ మలేశం, స్థానిక నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేశారు. శాలువాలు కప్పి సన్మానించారు. హరీశ్‌రావుకు స్వాగతం పలికిన వారిలో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, వల్లమాల కృష్ణ, మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, నాయకులు పనుమటి మమతా నరేందర్‌రెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, కీసరి రాంరెడ్డి, మహమ్మద్ అఫ్రోజ్, వెంకటేశం, గోపాల్, జనార్దన్‌రెడ్డి, వెంకన్న, నర్సింహ, అంజిరెడ్డి, సత్యనారాయణ, ప్రభాకర్, శాంతికుమార్ పాల్గొన్నారు.

చిరుమర్తి ఆధ్వర్యంలో స్వాగతం

రామన్నపేట : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును వలిగొండలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్‌రావుతో పలువురు సెల్ఫీలు దిగారు. 27న వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

భూదాన్ పోచంపల్లి : మాజీ మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం కలిశారు. ఈ నెల 12న శంషాబాద్‌లో జరుగనున్న తన కుమార్తె మైత్రిరెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ కర్నాటి రవీందర్, నాయకులు శేఖర్, రవి ఉన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లల్లో పనులను పూర్తి చేయించాలి

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర హనుమంతరావు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 8 : పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లల్లో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇండ్లను కలెక్టర్ హనుమంతరావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. అందులో ఏర్పాటు చేసే వసతులపై ఆరా తీసి వెంటనే పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 444 డబుల్ బెడ్రూం ఇండ్లల్లో తాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ పనులను త్వరలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. అందుకు కావాల్సిన రూ.2.55కోట్ల నిధులను మంత్రితో మాట్లాడి మంజూరు చేయించానని తెలిపారు. అనంతరం పట్టణంలోని సింగన్నగూడెం సమీపంలోని అంబేద్కర్ భవనాన్ని పరిశీలించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పట్టణంలోని తారకరామనగర్‌లో పేద మహిళ ఇంట్లో భోజనం చేశారు. కెనరా బ్యాంకు సహకారంతో అందజేసిన ఏసీలను పట్టణంలోని ఏరియా దవాఖానలో ఏర్పాటు చేయగా వాటిని పరిశీలించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

చౌటుప్పల్ రూరల్, ఏప్రిల్ 8 : గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన చౌటుప్పల్, నారాయణపురం, చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాగునీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మోత్కూరు, ఏప్రిల్ 8 : మండలంలోని పాటిమట్ల క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. ఎస్‌ఐ డి.నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామానికి చెందిన చెరుకు రాంబాబు (25) మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపలో తన బంధువైన బోడ సోమనర్సమ్మ చనిపోవడంతో బైక్‌పై వచ్చి సోమవారం రాత్రి తిరిగి గ్రామానికి బయల్దేరాడు. పాటిమట్ల క్రాస్ రోడ్డు వద్ద ఆగి ఉన్న వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టి కిందపడ్డాడు. ప్రమాదంలో రాంబాబు తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహానికి పోలీసులు పంచనామా చేసి రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు పోస్టుమార్టం కోసం తరలించారు. మృతుడి బావ కందుకూరి శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

వలిగొండ, ఏప్రిల్ 8 : వలిగొండ – నాగిరెడ్డిపల్లి రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని రైలు పట్టాలకు సమీపంలో మంగళవారం గుర్తించి నల్లగొండ మార్చురీకి తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మాందాపురం గ్రామ పరిధిలో రైలు పట్టాలకు సమీపంలో ఉదయం 11గంటల సమయంలో దుర్వాసన వస్తుండడంతో రైల్వే సిబ్బంది పరిశీలించగా.. కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహం కనిపించింది. వారి సమాచారంతో రైల్వే పోలీసులు పంచనామా నిర్వహించారు.

మృతుడి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాలు ఉంటుందని, నలుపు రంగు ఫుల్ టీ షర్ట్, సిమెంట్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, అతని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. నల్లగొండ రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు రైల్వే ఎస్‌ఐ బి.రామకృష్ణ తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే నల్లగొండ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ 8712658595 ఫోన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

చౌటుప్పల్ రూరల్, ఏప్రిల్ 8 : మండలంలోని దండుమల్కాపురం గ్రామం వద్ద పోలీసులు సోదాలు చేస్తుండగా.. అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఐదుగురు సభ్యులు చిక్కారు. చౌటుప్పల్ పట్టణంలో ఇటీవల ఊర క్రిష్ణమూర్తికి చెందిన కిరాణం షాపులో నుంచి ఏడు సిగరెట్ డబ్బాలు దొంగిలించినట్లు ఒప్పుకొన్నట్లు తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన లక్ష్మణ్ (45), రాకేశ్‌కుమార్ (28), దినేశ్ (19), అశోక్ జాట్ (32), భారత్‌కుమార్ (25) ముఠాగా ఏర్పడి పలు దొంగతనాలు చేసినట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ మన్మథకుమార్ తెలిపారు.

గోడ కూలి కార్మికురాలి మృతి

చౌటుప్పల్ రూరల్, ఏప్రిల్ 8 : మండలంలోని పంతంగి గ్రామంలో ప్రమాదవశాత్తు గోడ కూలి మీద పడటంతో కార్మికురాలు మృతిచెందింది. పోలీసుల వివరాల ప్రకారం.. చౌటుప్పల్‌కు చెందిన మల్లెనేని సుగుణమ్మ పంతంగి గ్రామంలో భవన నిర్మాణం పనులు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మొదటి అంతస్తు నుంచి కిందపడిపోయింది.

అదే సమయంలో గోడ కూలి ఆమెపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రామపంచాయతీ నిధుల అక్రమాలపై విచారణ

గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపడుతున్న ఎంపీడీఓ రాములునాయక్, ఎంపీఓ పద్మావతి

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 8 : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిధుల అక్రమాలపై మంగళవారం విచారణ చేపట్టారు. మండల కేంద్రానికి చెందిన ఎండీ హైమద్ గ్రామంలోని గృహ నిర్మాణాల అనుమతులు, దుకాణాల లైసెన్స్‌లు, పన్నుల వసూలు వివరాలను తెలుపాలని కోరుతూ సమాచార హక్కు చట్టం ద్వారా నెల రోజుల క్రితం సంబంధిత మండల స్థాయి అధికారులను కోరారు. మండల స్థాయి అధికారులు స్పందించకపోవడంతో కలెక్టర్‌కు, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. దాంతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ రాములునాయక్, ఎంపీఓ పద్మావతి విచారణ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిర్యాదుదారుడు చేసిన వివరాలకు సంబంధించిన రికార్డులు అందుబాటులో లేవని, సంబంధిత రికార్డులన్నీ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో ఉన్నాయని తెలిపారు. త్వరలోనే రికార్డులను తెప్పించి వివరాలను తెలియజేస్తామన్నారు. ఫిర్యాదుదారుడు హైమద్ మాట్లాడుతూ గ్రామంలో 250 ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదని, గృహ నిర్మాణాల అనుమతుల కోసం దొంగ రసీదులు ఇచ్చి మోసం చేయడంతోపాటు గ్రామపంచాయతీ నిధులను అక్రమంగా దోచుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సమగ్ర విచారణ చేపట్టి 2019 నుంచి 23 వరకు గ్రామపంచాయతీకి సంబంధించిన పూర్తి వివరాలను గ్రామసభను ఏర్పాటు చేసి వివరించాలని కోరారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, బిల్ కలెక్టర్ సుదర్శన్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, దశరథగౌడ్, మజ్జిగ రాంబాబు, బీఆర్‌ఎస్‌వీ నాయకులు సతీశ్, విశాల్, నరేశ్ పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

పల్లె దవఖానలో పనులను పరిశీలిస్తున్న తాసీల్దార్ అనిత

రాజాపేట, ఏప్రిల్ 8 : మండలంలోని పారుపల్లిలో పల్లె దవాఖానలో జరుగుతున్న మౌలిక వసతుల పనులను గ్రామ ప్రత్యేక అధికారి, తాసీల్దార్ అనిత మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, ఆర్ఐ నర్సింహులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

ధర్మారంలో ధాన్యం బస్తాను తూకం వేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, ఏప్రిల్ 8 : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని ధర్మారం, మానాయికుంటలో ఐకేపీ ఆధ్వర్యంలో, లక్ష్మీదేవికాల్వలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాలు, రాళ్లు లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, ఏఓ పాండురంగాచారి, ఏపీఎం వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెడె చంద్రయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నిమ్మనగోటి జోజి పాల్గొన్నారు.

'200 రోజుల ఉపాధి హామీ పని దినాలు కల్పించాలి'

ఉపాధి హామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాల్

రాజాపేట, ఏప్రిల్ 8 : ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పాల్ అన్నారు. మండలంలోని బొందుగుల గ్రామంలో ఉపాధి హామీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి కొలతలు లేకుండా దినసరి కూలి రూ.800 చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగారంలో వడదెబ్బతో మృతిచెందిన కూలీకి పరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో కట్ట లక్ష్మి, మానస, రవి, మధు, మల్లయ్య పాల్గొన్నారు.

'దవాఖానలో అన్ని రకాల మందులు ఉంచాలి'

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 8 : ప్రభుత్వ ఏరియా దవాఖానలో రోగులకు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. పట్టణంలోని ఏరియా దవాఖానను సీపీఎం నాయకులు మంగళవారం సందర్శించి ఓపీ విభాగం, మందుల కౌంటర్‌లో ఎన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పేరుకే పెద్దాసుపత్రి అని, పిల్లలకు, రోగులకు అన్ని రకాల మందులు అందుబాటులో లేవని, పిల్లల తల్లిదండ్రులు బయట డబ్బులు పెట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఓపీ కోసం వచ్చేవారిని వెంట వెంటనే పంపిచడంలో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నారని పేర్కొన్నారు. దవాఖానలో అన్ని రకాల మందులు అందుబాటులో లేకపోవడంతో డాక్టర్లే స్వయంగా చీటీలు రాసి బయట కొనుగోలు చేసుకోవాలని చెబుతున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు పర్యవేక్షించి దవాఖానకు వచ్చే రోగులకు న్యాయం చేయాలని కోరారు. లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు దండుగిరి లింగం, సాయి పాల్గొన్నారు.

పేదలపై భారాలు మోపుతున్న కేంద్రం : సీపీఎం

రామన్నపేటలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట, ఏప్రిల్ 8 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిత్యం ధరలు పెంచుతూ పేదలపై పెను భారాలు మోపుతుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. మంగళవారం గ్యాస్, పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు కాగానే ధరలు పెంచడం మోదీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు బోయిని ఆనంద్, కందుల హన్మంతు, నగేశ్, వెంకటేశం, విజయభాస్కర్, లెనిన్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

చౌటుప్పల్ రూరల్, ఏప్రిల్ 8 : మండలంలోని మందోళ్లగూడెం, గుండ్లబాయి, పంతంగి, అంకిరెడ్డిగూడెం, లింగోటం, నేలపట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి రాగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని రైతులకు తెలిపారు. రైతులు ధాన్యాన్ని పెద్ద, రాళ్లు లేకుండా తీసుకొని రావాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణపై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం సునీల్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 8 : ఐకేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు మొరిపిరాల, సర్వేపల్లి గ్రామాల్లో ప్రారంభించనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై మండల సమైక్య కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డీపీఎం సునీల్‌రెడ్డి మంగళవారం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యాపారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. సమావేశంలో ఏపీఎం కిరణ్, జిల్లా ఏపీఎం ఆనంద్, సీసీలు వెంకన్న, భాస్కర్, కంప్యూటర్ ఆపరేటర్ చంద్రస్వామి, అకౌంటెంట్ మానస పాల్గొన్నారు.

గుట్ట పాలిటెక్నిక్ కాలేజీలో 10న ఉద్యోగ మేళా

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 8 : పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 10న కోకా కోలా కంపెనీ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ 2024లో ఉత్తీర్ణతతోపాటు చివరి సంవత్సరంలో ఉన్న విద్యార్థినులు పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థుల వయో పరిమితి 18–24 సంవత్సరాలు, కనీస మార్కుల అర్హత 60 శాతం ఉండాలని తెలిపారు. సంవత్సరానికి రూ.3.5 లక్షల వేతనం, ఉచిత రవాణా, సబ్సిడీ భోజన సౌకర్యాలు కంపెనీ కల్పిస్తుందని వివరించారు. ఉద్యోగ మేళాలో పాల్గొనే విద్యార్థినులు ఒరిజినల్ పదో తరగతి, డిప్లమో సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, 3 పాస్ పోర్టు సైజ్ పొటోలు తీసుకురావాలని తెలిపారు. వివరాలకు 8919925381లో సంప్రదించాలని సూచించారు.

పారుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 8 : మండలంలోని పారుపల్లి గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు, మాజీ ఎంపీటీసీ బండ హంసమ్మ పాల్గొన్నారు.

మైనారిటీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

చౌటుప్పల్ రూరల్, ఏప్రిల్ 1 : మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలో గల మైనారిటీ గురుకుల పాఠశాలలో 2025–26 సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ సీహెచ్ బాలకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం హెచ్‌ఈసీ, సీఈసీ గ్రూపుల్లో ప్రవేశాలకు ఈ నెల 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. మైనారిటీలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, బ్యాక్‌లాగ్ పోస్టులకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

CAUTION NOTICE

The general public are here by informed that the lands to an extent of AC 128-19gts following Sy No's 759, 760, 761, 763, 765, 766 and 767, situated at Raigiri Village Bhongir Mandal, Yadadri – Bhuvanagiri-District, belonging to **Aurora Educational Society** represent by its secretary **Nimmatoori Ramesh Babu,** are under "Court Attachment" vide orders passed by the "Hon'ble Court of Additional Special Court IN THE CADRE OF DISTRICT JUDGE FOR TRAIL AND DISPOSAL OF COMMERCIAL DISPUTES AT HYDERABAD, Vide COP NO.124 OF 2024.
Hence the general public are here by cautioned not to deal with the above-mentioned properties.

Sd/- Unnam Law Firm
& Associates
4th Floor, Imperial Square,
HUDA Techno Enclave,
Hi-Tech City, Hyderabad,
Telangana – 500081, India
Tel : +91 9701 8 90 891

'స్పోర్ట్స్ కోచ్ నియామకాన్ని రద్దు చేయాలి'

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 8 : భువనగిరి కేంద్రీయ విద్యాలయంలో జరిగిన అక్రమ కాంట్రాక్ట్ స్పోర్ట్స్ కోచ్ నియామకాన్ని వెంటనే రద్దు చేసి అర్హత ఆధారంగా నియామకం చేపట్టాలని ఆకుల శ్రీనివాస్, మచ్చ నవీన్‌కుమార్ మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్ కేంద్రీయ విద్యాలయంలో భువనగిరి కేంద్రీయ విద్యాలయానికి సంబంధించిన స్పోర్ట్స్ కోచ్ నియామకాన్ని నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల ప్రిన్సిపాల్ చేపట్టారన్నారు. అర్హతతోపాటు స్థానిక పాఠశాలలో చేపట్టాల్సిన ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రమేయం లేకుండా ఏకపక్షంగా చేపట్టారని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని, నియామక విషయంలో ఏకపక్షంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌పై చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంఈఓ

గుండాల : సుద్దాలలో బడిబాటలో మాట్లాడుతున్న ఎంఈఓ అగ్గి రాములు

భూదాన్ పోచంపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

గుండాల, ఏప్రిల్ 8 : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ అగ్గిరాములు అన్నారు. మండలంలోని సుద్దాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు ప్రభుత్వ విద్య గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో బోధన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ఆయన వెంట పీడీ అమర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ముక్తాపూర్‌లో బడిబాట కార్యక్రమం

భూదాన్ పోచంపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ముక్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుబాబు అన్నారు. ముక్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడిలోనే పిల్లలను చదివించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందిస్తామని, ప్రభుత్వ బడుల బలోపేతానికి తల్లిదండ్రులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు దారెడ్డి మల్లారెడ్డి, మునుకుంట్ల బాలచందర్‌గౌడ్, నాయకులు నరేందర్, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, కృష్ణ, సంగీతలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి'

వలిగొండ, ఏప్రిల్ 8 : తెలంగాణ మలి దశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిష్టోఫర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ఉలుకు పలుకు లేదన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను జూన్ రెండులోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. సమావేశంలో పబ్బు లక్ష్మయ్య, చీమకండ్ల శ్రీనివాస్, జోగు యాదయ్య, నర్సింహ, రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 8 : మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన కుండె యాదగిరి (70) అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కుటుంబ సభ్యులకు పీఏసీఎస్ చందుపట్ల సంఘం సభ్యుల డివిడెండ్ నిధి నుంచి రూ.30వేల ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్‌రెడ్డి, నల్ల లక్ష్మి, సీఈఓ రాములు, సిబ్బంది నాగరాజు, సత్తయ్య, రైతులు పాల్గొన్నారు.